రామాయణం రచించిన మహనీయుడు

● జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

కార్యాలయంలో పూజలు చేస్తున్న జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్

మహబూబ్‌నగర్, అక్టోబర్ 17: ఆదికవి వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని జోగుళాంబ జోన్ డీఐజీ ఎల్ఎస్ చౌహాన్ పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతి సందర్భంగా డీఐజీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఆదికవి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా డీఐజీ మాట్లాడుతూ.. రత్నాకరుడు అనే ఒక సామాన్య వ్యక్తి బోయవాడిగా జీవితం గడిపి రామయాణం గ్రంథాన్ని రచించి మహనీయుడ య్యాడని పేర్కొన్నారు. వాల్మీకిని ప్రతిఒక్కరూ ఆదర్శంగా తీసుకొని ఆదర్శవంతులుగా జీవించి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఏఆర్ ఎస్పీ సురేశ్‌కుమార్, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు, వర్టికల్ డీఎస్పీ సుదర్శన్ సిబ్బంది పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకుసాగాలి

● దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

రాచాలలో వాల్మీకి జయంతిలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

మూసాపేట(అడ్డాకుల), అక్టోబర్ 17: వాల్మీకి మహర్షిని స్ఫూర్తిగా తీసుకొని బోయలంతా ముందుసాగాలని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. అడ్డాకుల మండలంలోని రాచాలలో గురువారం నిర్వహించిన వాల్మీకి జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వాల్మీకి మహోన్నత వ్యక్తి అని, ఆయన వారసులుగా ఉత్తమ జీవితాలను సాగిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా అడ్డాకుల మండల కేంద్రం తోపాటు, ఆయా గ్రామాల్లో వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు కృష్ణయ్య, మండల, గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలి

పూజలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నారాయణపేట టౌన్, అక్టోబర్ 17 : రామాయణ మహా గ్రంథాన్ని మనకు అందించిన మహాకవి వాల్మీకిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు. వాల్మీకి జయంతిని పురస్కరించుకొని కలెక్టరేట్‌లో గురువారం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మంచి గుణాలను అలవర్చుకోవాలని, సమాజ అభ్యున్నతికి పాటుపడాలని పిలుపునిచ్చారు. అలాగే ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్‌గౌతమ్ వాల్మీకి చిత్రపటానికి పూలమాల వేసి పూజలు చేశారు. వాల్మీకి ఆలయంలో ఆ సంఘం నాయకులు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ గరిమనరుల, బీసీ సంక్షేమ అధికారి ఖలీల్, డీపీఆర్‌వో రషీద్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జగదీశ్, నాయకులు ప్రతాప్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

మూసాపేట, అక్టోబర్ 17: మండలంలోని స్ఫూర్తితండాకు చెందిన సక్రునాయక్‌తోపాటు ఆయన కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గురువారం పరామర్శించారు. శనివారం సక్రు నాయక్ ఇద్దరూ కుమారులు సాయినాయక్, సాకేత్ నాయక్ నీటిగుంతలో పడి మృతి చెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే ఆల బాధితుల ఇంటికెళ్లి ఘటనపై ఆరా తీసి పరామర్శించాడు. అలాగే ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందిన పాండునాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే భూత్పూర్ మున్సిపాలిటీలోని నర్సింగాపూర్‌కు చెందిన బీఆర్ఎస్ నాయకుడు లక్ష్మీనారాయణ తండ్రి కృష్ణయ్య మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల గురువారం బాధితుడి ఇంటికెళ్లి మృతుడి ఫొటోకు పూలమాల వేసి నివాళుర్పించి, కుటుంబ సభ్యులను పరమార్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, చంద్రమౌలి, నారాయణగౌడ్, సత్య నారాయణ, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

పశువులకు టీకాలు

కృష్ణ, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని పశువైద్యశాలలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Chittemma W/o Gopi, age 31 yeras, Occ: Business, R/o H.No.8-57/8, Ullasnagar, Maddur Village & Mandal, Narayanpet Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot admeasuring 133.33 Sq. yrds out of Sy.No.226/C4 Situated at Maddur Village & Mandal, Narayanpet Dist, which is bounded as under; **East:** Others Plot, **West:** G.P. Road, **North:** G.P. Road, **South:** Others Plot.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Nallagonda Swarupa W/o Kondaiah, age 49 years, Occ: Business, R/o H.No.4-7-208/2, Auto Nagar, Ramagundam Village, Karimnagar Dist., **Applicant / Borrower / Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఆస్తిని తనఖా పెట్టుటకు అంగీకరించినారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Residential open plot No.39/B, admeasuring 200.00 Sq. yrds out of Sy.No.127/E Situated at Makthal Village & Mandal, Narayanpet Dist, which is bounded as under; **East:** 15 feet road, **West:** Plot No.48, **North:** Plot No.40, **South:** Plot No.38.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

IN THE COURT OF THE HONOURABLE PRINCIPLE JUNIOR CIVIL JUDGE AT MAHABUBNAGAR

O.S.NO. 914 OF 2023

Between:
Pujari Balappa ...Plaintiff
And
The, Tahsildar, Koilkonda mandal & others ... Defendants

NOTICE

To
Whom so ever it may concerns (Defendant no.2)

Take notice that the above plaintiff (Pujari Balappa) filed the subject suit to declare him as legal heir of the deceased Chinna Kondaiah who died on 14-01-2011 for effecting the mutation at Tahsildar, Koilkonda mandal in respect of the land bearing sy.no.292/A extent of Ac. 1-11 gts situated at Kannaiahpally village sivar, koilkonda mandal, Mahabubnagar District in his name. The above suit is posted on 13-11-2024 at 10-30 A.M. If anybody got any objections or claims in the above suit relief and issues, may appear before the Hon'ble Prl Junior civil judge, Mahabubnagar on the said date and time either in person or through an Advocate. If no objection is received on that day, the matter will be decided according to law by treating that no objections received.

// BY THE ORDER OF THE COURT//

AKARAPU UDAYA BHASKER & V.NARESH KUMAR
ADVOCATES
RAJENDRA NAGAR, MAHABUBNAGAR
MOBILE: 9849255580

చౌదర్‌పల్లిలో పూజలు చేస్తున్న వాల్మీకి బోయ కులస్తులు

దేవరకద్రలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్లలో పూజలు చేస్తున్న వాల్మీకులు, కాలనీవాసులు

వైభవంగా వాల్మీకి మహర్షి జయంతి

- విగ్రహాలు, చిత్రపటాలకు ప్రత్యేక పూజలు
- శోభాయాత్రలు, అన్నదాన కార్యక్రమాలు
- ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధుల హాజరు

వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం మహబూబ్‌నగర్, నారాయణపేట జిల్లాల్లో గురువారం ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని రామాలయాలు, వాల్మీకి ఆలయాల్లో విగ్రహాలు, చిత్రపటాలకు వాల్మీకి కులస్తులు, రాజకీయ నాయకులు, అఖిలపక్ష నాయకులు, అధికారులు పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

నెట్‌వర్క్ నమస్తే తెలంగాణ, అక్టోబర్ 17

పులిమామిడిలో పూజలు చేస్తున్న గ్రామస్తులు

మరికల్ : వాల్మీకి ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

మరికల్ : ఎక్లాస్‌పూర్‌లో..

ఆదికవిని స్ఫూర్తిగా తీసుకోవాలి

● మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మూసాపేట, అక్టోబర్ 17: వాల్మీకి మహర్షి కఠోర దీక్ష, పట్టుదలతో కష్టనష్టాలకు ఓర్చుతూ సంస్కృత సాహిత్యంలో ఎంతో పెరెన్నికగల వ్యక్తిగా నిలిచారని మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సూచించారు. మూసాపేట మండలంలో వాల్మీకి జయంతి సందర్భంగా వాల్మీకి సంఘాల ఆధ్వర్యంలో మండలంలోని ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆల పాల్గొని ప్రారంభించారు. అదేవిధంగా మండల కేంద్రంతో పాటు, ఆయా గ్రామాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూల మాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మూసాపేటలో ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల

నర్వలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శ్రీహరి

వాల్మీకి జీవితం.. ఆదర్శనీయం

● ఎమ్మెల్యే వాకిటి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం

మక్తల్, అక్టోబర్ 21: రామాయణ గ్రంథ రచయిత వాల్మీకి మహర్షి జీవితం అందరికీ ఆదర్శనీయమని.. ఆయన అడుగు జాడల్లో నడవాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం వాల్మీకి జయంతిని పురస్కరించుకొని నర్వ మండల కేంద్రంలోని వాల్మీకి ఆలయంలో విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అలాగే మక్తల్ పడమటింజపేట స్వామి ఆలయంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో వాల్మీకి కులస్తులు, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్లకు నిధులు మంజూరు

● జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

జడ్చర్ల, అక్టోబర్ 17: నియోజకవర్గంలోని ఏడు పంచాయతీ రోడ్లను బీటీలుగా మార్చేందుకు రూ.15కోట్లు మంజూరైనట్లు జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గురువారం ప్రకటనలో తెలిపారు. జడ్చర్ల మండలంలోని కిష్టారం-అంబా పూల్ వరకు రెండు కిలోమీటర్లకు రూ.1.55 కోట్లు, బాలానగర్ మండలంలోని మోతీఘన పూల్-రాయికల్ వరకు మూడు కిలో మీటర్లు రూ.2.40కోట్లు, గంగాధర్‌పల్లి-రామేశ్వరం ఆలయం వరకు 2 కిలోమీటర్లు రూ.1.55 కోట్లు, నవాబ్‌పేట మండలంలోని కొల్లూరు ఆర్‌అండ్‌బీ రోడ్డు-దేపల్లి వరకు 5 కిలోమీటర్లు రూ.4.15కోట్లు, రాజాపూర్ మండలంలోని మైసమ్మకుంట-కేశ్యానాయక్ తండా వరకు 1.20కిలో మీటర్ రూ.90లక్షలు, ఊర్కొండ మండలంలోని రాచాలపల్లి-మాధారం వరకు 3కిలో మీటర్లకు రూ.2కోట్లు, సింగంపల్లి-లక్యాతండా మీదుగా నాయనికుంటతండా వరకు 3కిలో మీటర్లకు రూ.2.45కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. జడ్చర్ల నియోజకవర్గంలో అన్ని మండలాల్లో కలిపి మొత్తం 19.20కిలోమీటర్ల బీటీ రోడ్డును రూ.15కోట్ల నిధులతో నిర్మించనున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఊట్కూర్, అక్టోబర్ 17: మండల కేంద్రంలోని పీఏసీసీఎస్ వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ అధ్యక్షుడు బాల్‌రెడ్డి, జిల్లా సహకార సంఘం మానిటరింగ్ అధికారి అనసూయ, తాసీల్దార్ రవి, ఎంపీడీవో ధనుంజయగౌడ్, మాజీ జెడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, కార్యదర్శి హుస్సేన్ పాల్గొన్నారు.

రేపు విద్యుత్ వినియోగదారుల ఫోరం సమావేశం

జడ్చర్ల, అక్టోబర్ 17: మహబూబ్‌నగర్ జిల్లా విద్యుత్ విని యోగదారుల ఫోరం సమావేశాన్ని ఈనెల 19న జడ్చర్లలోని డీఈ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఏడీఈ ధౌర్యానాయక్ గురువారం ప్రకటనలో తెలిపారు. విద్యుత్ విని యోగదారుల సమావేశానికి చైర్‌పర్సన్ అండ్ మెంబర్ టెక్నికల్ నాగేశ్వరరావు, మెంబర్ ఫైనాన్స్ రామాంజనాయక్, ఇంటిపెండెంట్ మెంబర్ వెంకట్ పాల్గొననున్నారని తెలిపారు. సమావేశంలో విద్యుత్ విని యోగదారుల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నట్లు తెలిపారు. విద్యుత్ సమస్యలుంటే నేరుగా ఫోరం దృష్టికి రాత పూర్వకంగా అందజేసి సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయానికి సంబంధించిన సమస్యలు ఉంటే ఫిర్యాదుతోపాటు ఆధార్‌కార్డు, పట్టాదార్ పాస్‌పుస్తకం జిరాక్స్ జతచేయాలని తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ అర్బన్, అక్టోబర్ 17: వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం మహబూబ్‌నగర్‌లో శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన ఫ్యాకల్టీ నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీవైఎస్‌వో శ్రీనివాసులు గురువారం ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు బ్యూటీషియన్(డి ప్లొమా, గ్రాడ్యుయేట్, ఇంటర్), ఫ్యాషన్ డిజైనింగ్, గార్మెంట్ మేకింగ్(మూడేళ్ల డిప్లొమా), కంప్యూటర్(పీజీ డిప్లొమా, బీఎస్సీ, బీసీఏ, ఎంసీఏ) అనుభవ సర్టిఫికెట్లు, విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్‌కార్డుతో ఈనెల 22వ తేదీలోగా పాత డీఈవో కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

కురుమూర్తి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే జీఎమ్మార్
- బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ విడుదల, ఏర్పాట్లపై సమీక్ష

దేవరకద్ర రూరల్(చిన్నచింతకుంట), అక్టోబర్ 17: సప్తగిరులలోని కాంచన గుహలో కొలువుదీరిన వేంకటేశ్వర స్వామి ప్రతిరూప వైన కురుమూర్తిస్వామి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలని కలెక్టర్ విజయేందిర బోయి, ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈనెల 31నుంచి ప్రారంభకానున్న జాతరకు సంబంధించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చేపట్టాల్సిన ఏర్పాట్లపై గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని అధికారులకు సూచించారు. వాహనాల పార్కింగ్ వసతి, దర్శనం చేసుకునే భక్తులకు రద్దీ కలుగకుండా క్యూలైన్‌పై పోలీసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పుష్కరిణి, తాగునీటి వసతి, విద్యుత్, కల్యాణకట్ట తదితర విషయాలపై చర్చించారు. వైద్యారోగ్య సిబ్బంది, జాతరలో కావాల్సిన మందులు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకుముందు ముందుగా కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను కలెక్టర్, అధికారులతో కలిసి విడుదల చేశారు. అలాగే కౌకుంట్ల మండలంలోని అప్పంపల్లి పీఏసీసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఎస్పీ జానకి, అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాల పోస్టర్‌ను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్, అధికారులు

ఉట్టిగా చెప్పడ మేనా.. ఇచ్చే డ్మైనా ఉందా?

● అధికారులతో ఉజ్జిలి ముంపు గ్రామస్తుల మొర

మాగనూరు, అక్టోబర్ 17: ముంపు గ్రామాన్ని ఉట్టిగా వచ్చి చూసి పోవడమేనా భూములు కోల్పోయిన వారికి డబ్బులు ఇచ్చేదేమైనా ఉందా? లేదా? అని ఉజ్జలికి చెందిన ముంపు గ్రామస్తులు అధికారులతో మొరపెట్టుకున్నారు. గురువారం ఉజ్జలి ముంపు గ్రామాన్ని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి, స్పెషల్ డిప్యూటీ తాసీల్దార్ రవీందర్ డ్డి సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశమ య్యారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో ఉజ్జలికి రూ.13కోట్లు మంజూరయ్యాయని, అలాగే పీఎం ఆయూష్ యోజన కింద లబ్ధిదారులకు రూ.లక్షా 20వేలు కూడా మంజూరైనట్లు తెలిపారు. అలాగే ఇంటి నిర్మాణానికి రూ.50వేలు, మరుగుదొడ్డికి రూ.3వేలు, పశువుల షెడ్డుకు రూ.15వేలు, రవాణా సామగ్రికి రూ.5వేలు అందేలా చూస్తామని తెలిపారు. అనంతరం ముంపు గ్రామానికి సంబంధించి మండల అధికారుల నుంచి వివరాలు సేకరించారు. డబ్బులు పంచే విషయంపై ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పూర్తి వివరాలు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మాగనూరు ఆర్ఐ శ్రీశైలం, ఎస్సై అశోక్‌బాబు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విశాలాక్షి

'ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి'

మహబూబ్‌నగర్, అక్టోబర్ 17: తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఏఐఎస్ఎఫ్ కార్యాలయంలో గురువారం విలేకరులతో మాట్లాడారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని పేర్కొన్నారు. అధికారంలోకి రాగానే బకాయిలు మొత్తం ఒకేసారి విడుదల చేస్తామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చి పదినెలైనా నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శులు రాజశేఖర్ లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు పవన్, నాయకులు సురేశ్, రాజేశ్, చిరంజీవి పాల్గొన్నారు.

బదిలీ టీచర్లను రిలీవ్ చేయాలి

నారాయణపేటరూరల్, అక్టోబర్ 17 : జూలైలో బదిలీ అయిన ఎస్‌జీటీలను షరతులు పేరిట రిలీవ్ చేయకుండా నిలిపివేయడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, వారిని వెంటనే రిలీవ్ చేయాలని తపస్ ఆధ్వర్యంలో గురువారం డీఈవో అబ్దుల్‌ఘనికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ సంఘం నేతలు మాట్లాడుతూ నూతన ఉపాధ్యాయులు వచ్చిన తరువాత రిలీవ్ అవుతామని ఆశతో ఎదురు చూసిన ఉపాధ్యాయులకు నిరాశే మిగిలిందన్నారు. అలాగే కొందరు ఉపాధ్యాయులను రిలీవ్ చేసి.. మరికొందరిని చేయకపోవడంతో సర్వీస్ సమస్య వస్తుందని.. బదిలీ అయిన వారిని వెంటనే రిలీవ్ చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణారెడ్డి, నరసింహ, శ్రీనివాస్, అంబర్‌నాథ్ పాల్గొన్నారు.

పండుగ వేళ అదనపు ఆదాయం

- నారాయణపేట డీఎం లావణ్య

నారాయణపేట రూరల్, అక్టోబర్ 17 : దసరా పండుగ సందర్భంగా అక్టోబర్ 2 నుంచి స్పెషల్ బస్సులను నడపడం ద్వారా అదనపు ఆదాయం సమకూరినట్లు డీఎం లావణ్య తెలిపారు. గురువారం డిపో మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మామూలు రోజుల్లో పేట డిపోకు రోజుకు రూ.18 లక్షల నుంచి రూ.19 లక్షలు వచ్చేవని.., పండుగ వేళ నిత్యం రూ.23 లక్షల నుంచి రూ.24 లక్షల కలెక్షన్లు వచ్చాయన్నారు. ఈ నెల 14న రూ.32 లక్షలు, 15న రూ.27 లక్షల ఆదాయం వచ్చిందని, హైదరాబాద్‌కు అదనంగా 100 ట్రిప్పులు నడిపామన్నారు. అదనపు ఆదాయానికి కృషి చేసిన సిబ్బంది, సహకరించిన ప్రయాణికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డిపో సీఐ అలివేలమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న నాయకులు

అన్ని గ్రామాలకు బస్సులు నడపాలి..

జిల్లాలోని అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సులను నడపాలని కోరుతూ పీడీఎస్‌యూ నాయకులు డీఎం లావణ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేశ్ మాట్లాడుతూ వివిధ గ్రామాల నుంచి చదువుకోసం విద్యార్థులు జిల్లా కేంద్రానికి వస్తుంటారని, సెలవులు ముగిసి ఐదు రోజులైనా చాలా గ్రామాలకు బస్సులు నడపడం లేదన్నారు. వెంటనే అన్ని గ్రామాలకు బస్సులను పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విష్ణు, వైశాలి, అంజి, పార్వతి, అరుణ, భార్గవి తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్లలో భారీ వర్షం

జడ్చర్ల, అక్టోబర్ 17 జడ్చర్ల మండలంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి పట్టణంలోని ప్రధాన రహదారిపై నీళ్లు నిల్వడంతో వాహన రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగాయి. వారం రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో చేతి కొచ్చిన పంటలు పొలాల్లోనే తడిసి ముద్దవుతున్నాయి. పత్తి చెట్టుపైనే మొలకెత్తు తోందని, కాయలు మురిగి నేలరాలుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూర్పిళ్లు చేసిన మొక్కజొన్న ఆరబెట్టడానికి వీలులేకుండా పోయిందని.. మొక్కజొన్నలు బూజువచ్చే ప్రమాదం ఉందని ఆందోళన చెందుతున్నారు. వర్షాల కారణంగా చేతికొచ్చిన పంటలు వర్షం పాలవుతున్నాయని, రైతులు వాపోతున్నారు.

జడ్చర్ల-నాగర్‌కర్నూల్ ప్రధాన రహదారిపై వాహనదారుల ఇక్కట్లు

డ్రైవర్‌కు రిమాండ్

బాలానగర్, అక్టోబరు 17: అజాగ్రత్తగా లారీ నడిపి ఒకరి మృతికి కారణమైన డ్రైవర్‌ను గురువారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తిరుపాజీ తెలిపారు. మండల కేంద్రంలో ఈనెల 11న రాత్రి బైక్‌పై వెళ్తున్న వ్యక్తిని టిప్పర్ ఢీకొట్టిన ప్రమాదంలో మొదంపల్లికి చెందిన నాయిని స్వామి మృతిచెందాడు. ప్రమాదానికి కారణమైన టిప్పర్ డ్రైవరు మండలంలోని చింతకుంటతండాకు చెందిన మంజ్యానాయక్‌ను రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

గుండుమాల్ ఏవోగా రేష్మారెడ్డి

కోస్గి, అక్టోబర్ 17 : గుండుమాల్ ఏవోగా రేష్మారెడ్డి గురువారం రైతువేదికలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం మండలంలోని ఏఈవోలు రేష్మారెడ్డిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కోస్గి ఏవో రామకృష్ణారెడ్డి, ఏఈవోలు హర్షవర్ధన్, తిరుపతి, నరేందర్, అజయ్, వినోద్ పాల్గొన్నారు.

108లో ప్రసవం

అంబులెన్స్‌లో పుట్టినబిడ్డ

భూత్పూర్, అక్టోబర్ 17: మండలంలోని పాతమొల్గర శివారులోని ఓ ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన నారాయణ భార్య సునీత సోమవారం రాత్రి పురిటి నొప్పులు రావడంతో వెంటనే 108కు కాల్ చేశారు. అంబులెన్